గతపత్రికలో "అంతర్వాణిబాహువు" అను వ్యాసము "ప్రకృతి" యను మాసపత్రికనుండి ప్రకృతి పత్రికా సంపాదకులకును, వ్యాసకర్తలకును కృతజ్ఞతతో గ్రహింపబడినది. సదరుమాసపత్రికను గూర్చి యీసంచికలో స్థలాంతరమున వివర్శ చేయబడినది.

గోలకొండ పత్రిక

శ్రీయువనామ సం॥ చైత్ర శు ౫

సోమవారము

నిజాంసాగరు ప్రాజక్టు

నిజాంసాగరుప్రాజక్టు నిర్మాణము జయప్రదముగ సంపూర్తియైనందుకు హైదరాబాదు రాష్ట్రము గర్వించవచ్చును. ౪౪ కోట్ల రూపాయలఖర్చుతో ఏడేండ్లకాలము తీసికొన్న యీ ప్రాజెక్టు ప్రపంచములోని గొప్ప చెఱువులలో నొకటియనియు, ఇండియాలో నిర్మింపబడిన గొప్ప చెఱువులలో రెండవదియనియు, ఇంతగొప్ప చెఱువు ప్రారంభమునుండి అంతమువరకు శ్రీ మ. వ. నిజాంప్రభువుగారి విశ్వాసపాత్రులగు ప్రజలచేతనే నిర్మించబడెననియు చెప్పుకొనగలిగినందుకు నవాబ్ అలీనవాజ్ జంగ్ గారు, వారి యనుచరాధికారులతోకూడ ఏలగర్వించరాదు? నవాబ్ అలీనవాజ్ జంగ్ గారి, రాష్ట్రాభిమానము ప్రశంసనీయమైనది. ఈప్రాజక్టు నిర్మాణ పరిపూర్తిచే నవాబ్ గారు, తగిన అవకాశ మిచ్చినచో, నిజాంరాష్ట్రీయులు బ్రిటిషుయిండియాను దాటి ప్రపంచమందు నాగరికతలో బ్రిటిషుయిండియాను మించియున్న యితరదేశములతోకూడ సరిసమానముగున్నానము నాక్రమించగలరని నిరూపించినారు [illegible] గారికి కృతజ్ఞులై వారికి [illegible] [illegible] [illegible] [illegible] యుక్తముగనే యున్నది.

ప్రభుత్వమువారు [illegible] [illegible] సాధ్యమైనంత యెక్కువమందికి [illegible] [illegible] మాటపిస్తి. ఈనిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణములోకూడ [illegible] చీఫ్ యింజనీర్ అగువారు [illegible] యంత్రసాధనములను సాధ్యమగునంత తగ్గించి [illegible] యధిశేషముగా కూలివాని [illegible] ద్వారానే చేయించుకొనినారు. ఇందువల్లచాలమంది రాష్ట్రీయులగు కూలిపనివారలకు సంపాద్యము లభించినది. ఇందుకూడ నవాబ్ అలీనవాజ్ జంగ్ గారు పరిపాలనయందలి బాధ్యతను చక్కగా గుర్తించిరని సూచించుచున్నది.

ఇంతగొప్పవ్యయముతో ౨౭౫౦౦౦ యెకరములకు నీటిపారుదలగావించగల గొప్పప్రాజెక్టు నిర్మాణమును గావించినందుకు, తగినంతలాభము వ్యవసాయాభివృద్ధి ప్రజలుపొందునపుడు ప్రాజెక్టు కారకు [illegible] [illegible] పూర్తి [illegible] తార్థులమైతిమన్న తృప్తి కలిగించవచ్చును. ఈప్రాజెక్టు ప్రాంతములో చెఱకును విస్తారముగ పైరుచేసి, ఆచెఱకునంతటిని యీరాష్ట్రములోనే బెల్లము చక్కెరచేసి అమ్ముటకు సౌకర్యములున్నచో యీప్రాజెక్టువల్ల గొప్పలాభమేర్పడునని అలీ నవాజ్ జంగ్ గారు తలచుచున్నారు. ఎట్లైనను యీప్రాజెక్టుకు కారకులగువారికి, దానివలన రాష్ట్రముయొక్క ద్రవ్యోత్పత్తి స్పష్టముగా యెక్కువగునంతవరకు, ప్రాజెక్టుపని పూర్తి అయినదని తలచకుండ ఆయావిషయములన్నిటియందు నిపుణులగువారి సంప్రదింపులతో పనిచేయునట్లు బాధ్యతాధికారములను యిచ్చియుంచుట మేలని మాతలంపు.

సార్వభౌముని ఆదర్శము

రజతోత్సవ సందర్భమున ఇండియాదేశమునుండి యెవరుగాని వినతిపత్రములనుగానీ, కానుకలనుగాని తమకు పంపరాదని జార్జిసార్వభౌముడు తనయున్న కోరికను స్పష్టపరచినాడు. కానుకలద్వారా తమ ప్రజలనుండి ద్రవ్యమును లాగుట సార్వభౌముని మనస్సుకు యిష్టము కాలేదని దీనివల్లసూచితమైనది. మనసార్వభౌమునికి మిత్రులుగ నెంచబడు సంస్థానాధిపతులు ఈ ఆదర్శమును తమజీవిత సంబంధములలో కూడ నాచరణలో నుంచుటకు నేర్చుకొనవలసియున్నది.

అధికారులకు కానుకలిచ్చు పద్ధతివలన అధికారమందున్న వారికి పక్షపాతబుద్ధి పొడమి న్యాయము కలుషితము కావచ్చును. కాబట్టియే బరోడా ప్రభుత్వమువారు ప్రభుత్వాధికారులెవరికిగాని వినతిపత్రములను, ప్రశంసాపత్రములను ప్రజలెవరుగాని సమర్పించరాదని శాసించిరి.

[illegible] కనుక ప్రతిసంస్థానప్రభువున్ను మొదట తనఆచరణలో యీనియమము ననుసరించుచు తన ప్రభుత్వాధికారులవిషయము నగూడ యీ నియమమును ఆచరణలో నుంచునట్లు చేయవలెను.

ముషీరాబాద

శ్రీ రామకల్యాణమహోత్సవము

[illegible] శ్రీరామకల్యాణ [illegible] వేరియున్న ముషీరాబాద [illegible] శ్రీరామదేవాలయములో యీ యువనామ సం॥ర చైత్ర శు॥ [illegible] గురువారము, శుక్రవారము ప్రభృతి కల్యాణోత్సవము, చైత్ర శు॥ [illegible] బుధవారమున [illegible] హనుమజ్జయంతి సేవ, చైత్ర శు॥ పౌర్ణమి [illegible] శ్రీరథోత్సవము జరుగగలదు.

శ్రీరామనవమి

వీణాగానము

[illegible] శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమందిరమున [illegible] [illegible] తారీఖు శనివారము శ్రీరామనవమినాడు సాయంకాలము [illegible] గంటలనుండి [illegible] గంటలవరకు బ్రహ్మశ్రీ ఆదిపూడి సోమనాథరావు పంతులుగారి [illegible] విద్యాకళాశాలయందలి నాటకశాలయందు నిర్వహించబడును. శ్రీ ఆదిపూడి [illegible] గారు తమవీణానైపుణ్యమును ప్రదర్శించెదరు.

[illegible]

విధేయుడు,

[illegible] కార్యదర్శి.

నైజాంప్రభుత్వపు సహాయోక్తి

[illegible] నిజాంప్రభుత్వ ప్రకటనకారుడు [illegible] తెలియజేయుచున్నాడు:—

నైజాం రైల్వేవారు [illegible] జిల్లా [illegible] [illegible] [illegible] [illegible] ప్రకటించుచుండవచ్చుననుచున్నది.

ప్రభుత్వమువారు [illegible] [illegible] [illegible] [illegible] అనుకొనుచున్నారు అట్టివాటి రైల్వేవారి యీకొత్త తీర్మానమును తెలిసికొనగోరుచున్నారు.

[illegible] ఈ రాష్ట్రములోను బ్రిటిషుయిండియాలోను సరాసరి ఛార్జి చాలా యెక్కువయే

మరియొక సంస్థానముపై

హైదరాబాదు రాష్ట్రబహిష్కారము తొలగుట

మ. వ. నిజాంరాష్ట్రములోనికి అగ్గిపెట్టెలను పంపరాదని బహిష్కరించబడిన సంస్థానముల [illegible] పట్టికనుండి [illegible] [illegible] సంస్థానమునుండి [illegible] ఈరాష్ట్రమునకు పంపబడు అగ్గిపెట్టెలవిషయమున నిబంధనలప్రకారము వర్తించవు అని ప్రభుత్వ ప్రకటన కారుడు తెలియజేయుచున్నారు

కీ. శే. వలియుద్దౌలా ధర్మపత్ని మరణము

కీ॥ శే॥ నవాబు వలియుద్దౌలాగారి ధర్మపత్ని యీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నవాబు [illegible] [illegible] నవాబు మిర్జా [illegible] [illegible] ప్రభుత్వోద్యోగులు మరియు న్యాయాధిపతులు న్యాయవాదులు జాగీరుదారులు [illegible] [illegible] కొంతకాలము [illegible] [illegible] [illegible] తెలియుచున్నది

హైదరాబాదు సనాతనధర్మసభా ప్రచారము

శ్రీస్వామి పండిత [illegible] శాస్త్రిగారు మహారాష్ట్ర [illegible] హైదరాబాదునకు [illegible] [illegible] ప్రచారము [illegible] తెలియుచున్నది.

సిమెంటుస్తంభము కూలి

మృత్యువాత

[illegible] అతిథిభవనమున [illegible] ఒకయింటి సిమెంటుస్తంభము కూలిపడుటచే [illegible] [illegible] [illegible] మరణించెను.

నెలలో ఒక్కప్రాంతములో

౩౦౦౦ పెండ్లిండ్లు

౧౯౩౫ సం॥ మార్చి నెల సింధులో ౩౦౦౦ పెండ్లిండ్లు జరిగినవి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వివాహములు జరుగుచున్నవి. ౧౮ సం॥ వృద్ధునకు [illegible] బాలికనిచ్చి పెండ్లిచేసిరి.

మసీదుగస్తీ వల్ల హిందువులలో సంచలనము

పునర్విమర్శనకై హిందువుల ప్రార్థన

మసీదులకు ౧౦౦ అడుగులదూరములో ప్రార్థనాసమయములో యెట్టివాద్యములను గాని వాయించరాదనియు, మరియెట్టిశబ్దమును గాని చేయగూడదనియు —ఇట్టిమరికొన్ని ఆజ్ఞలను మసీదులవిషయమై యీమధ్య మ. ఘ. వ. నిజాంప్రభుత్వపు మతశాఖవారు జారీచేసియుండిరిగదా! ఈఆజ్ఞలవల్ల తమ స్వాతంత్ర్యమునకు భంగకరముగానున్నవని తెలుపుచు హైద్రాబాదు హిందూప్రజలు రెసిడెంటుగారికిని, మ.ఘ.వ. నిజాంప్రభుత్వ ప్రధానామాత్యుడగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాదరుగారికిని మ. ఘ. వ. నిజాంప్రభువుగారికిని మెమొరియలు పెట్టుకొన్నట్లు తెలియుచున్నది.

సుల్తాన్‌బజారు (పూర్వము రెసిడెన్సీబజారులు) పౌరులు గతమాసమధ్యములో గౌరవనీయులగు రెసిడెంటు దొరగారికి ఒకవిజ్ఞప్తి నంపుకొనిరి. ఆవిజ్ఞప్తియందు మ.ఘ.వ. నిజాంప్రభుత్వ మతశాఖవారి గస్తీనిబంధనల సంగ్రహముగా యింగ్లీషులోకి అనువదింపబడెను. ఈఅనువాదముతర్వాత విజ్ఞప్తికర్తలు వాదించుచున్నారుగదా. రెసిడెన్సీబజారులను నిజాంప్రభుత్వమువారికి అప్పగించుటకుపూర్వము అక్కడిపౌరులకుతమ బ్రిటిషుపరిపాలనలో నెట్టిసౌకర్యములు, సుఖములు, హక్కులునుండెనో అటేనిజాంప్రభుత్వము క్రిందకూడ నుండగలవనియు విశ్వాసము కలిగించబడెను. కాని యిప్పటి యీగస్తీచే మహావ్యక్తివిషయమై మతస్వాతంత్ర్యము సంకుచితము చేయబడినది. యీగస్తీయొక్క నిబంధనలు కఠినముగా ప్రత్యక్షరము నమలుపరచబడుచో హిందువులు యిండ్లలోపూజచేసికొనుటకూడ మానుకొనవలసి యుండును ”

ఈవిషయమై ప్రభుత్వమువారు యిదివరకన్ని యీగస్తీలు కానిచ్చియుండిరికాని ఆగస్తీల ప్రకారము పోలీసువారు నేరముగా పరిగణించుపద్ధతి యేర్పరచబడినందున యిప్పటిగస్తీకిని ఆగస్తీలకును భేదమెంతయోగలదు. ఇప్పటిగస్తీచే పోలీసులకు నేరముపట్టు అధికారమీయబడినది. అందువల్ల పోలీసులు వాద్యములవలన ప్రార్థనకు భంగముకలిగినదా లేదా అని విచారించక నే, అసలు మసీదులో ప్రార్థనలుజరుగకపోయినను కూడ నేరమొనర్పబడెనను అనుమానముతో పౌరులను నిర్బంధించవచ్చును.

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాదరుగారికి విజ్ఞప్తి నంపుచు పి. వి. జోషిగారు ౧-౩-మార్చి ౧౯౩౯ తారీఖునాడు మతశాఖ కార్యదర్శియగు నవాబు అఖ్తరుయార్జంగ్ బహాదరుగారికి ఒక కవరులో పంపిన జాబులో నిట్లువ్రాసిరి:—

„౧౯౩౯ ఫిబ్రవరి ౫౧వ తేది ఆదివారమునాడు తమరును, నేనును, నవాబు రహమత్ యార్జంగు బహాదరుగారును, హామ్‌ద్ ఖానుగారును తమఆఫీసులో యీమధ్య మసీదులసమీపమున వాద్యములధ్వనినిగూర్చి తమఆఫీసునుండి జారీచేయబడిన గస్తీనిగూర్చి సంభాషించినపుడు యీక్రొత్తనిర్బంధములవలన ఫలితమునుగూర్చి చర్చించి, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

„[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] హిందువులు తమ మతసంబంధమైనవులను నిర్వహించుటకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కృతజ్ఞుడను ”

మంత్రిగారి [illegible] జోషిగారు మహారాజా కార్యదర్శి [illegible] [illegible] [illegible] [illegible] హైద్రాబాదు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మొదలగువాన్నము:—

మసీదుగస్తీయొక్క [illegible] [illegible] [illegible] ప్రకటితే చేయబడియున్నదో అది ౧౧ యిస్ఫందార్ ౧౩౪౮ వ తేదీనాటి జరీదాలో ప్రకటించబడినదిగాని మహాత్మ్యదిన [illegible] [illegible] [illegible] మసీదులవద్ద వాద్యములన్నిటి విషయమునకుసంబంధించిన ఫర్మానా విషయమై నిన్నటివలెనే చర్చించి నసీప్సెటు జోషిగారు ౩౯ యిండ్లక్రిందటి వరకు మసీదుల సమీపమున వాద్యములను వాయించరాదను నిర్బంధమే లేకుండెను. ౧౩౪౫ వ ఫసలీలో మతశాఖవారు మసీదులయెదుట వాద్యములవాయించరాదని నిషేధించినప్పుడు అంతకుముందు మసీదులయెదుట అన్నివిధముల వాద్యములు నువాయించబడు చుండెననిచెప్పకొని, నమాజుసమయములో మేమయివాంగారు చెప్పు ప్రార్థనామంత్రములు ప్రార్థనచేయుటకు వచ్చినవారికి స్పష్టముగా వినపడకుండుటచే యీనిర్బంధము చేయవలసి వచ్చినదనిరి. వాద్యములువాయించుటవల్ల నుసముయొక్క పవిత్రతచెడిపోయెనను ఆక్షేపణయే చేయబడలేదు. ఆ ఆజ్ఞ ౧౩౫౦ వ తారీకునాడు ఒకగస్తీజారీచేయబడెను. కానిదానిలోని వరతులకొంచెముగ ౪ ఇస్ఫందార్ ౧౩౫౧ ఫసలీతారీఖునాటి మరియొకఆజ్ఞచేతగ్గించబడెను. అయితే మసీదులయెదుట వాయిద్యములువాయించరాదను నిర్బంధము అట్లనే యుండెను. ౧౩౪౮ తర్వాత మరియొక ప్రభుత్వ ప్రకటనగావింపబడెనుకాని అది అనుకూలముగ లేదు. ప్రస్తుతగస్తీ వాద్యములువాయించుటయేగాక, మంత్రపారాయణమును, చప్పట్లను జయజయధ్వనులనుకూడ నిషేధించుచున్నది. ఈపనులు మసీదులయెదుట నేగాక, వాటివెనుకకూడ నిషేధింపబడినవి. ఈనిషేధము యిట్టి ప్రార్థనాస్థలములకును. మసీదులకు ౧౦౦ అడుగులలోనుండు యిండ్లకుకూడ అన్వయింపచేయబడినది. మసీదుఆవరణకూడ మసీదులోనే లెక్కకట్టబడెను. కొన్నిమసీదులకు పెద్దపెద్దఆవరణలుగలవు. యీనిషేధము అమలుజరుపబడినచో ముసల్మానులుకానివారు మసీదులకు వాటిప్రహరీల సమీపమున నివాసము చేయలేరు. మహావ్యక్తివిషయుల దేవాలయములు పూజామందిరములు ఆవేళముల మసీదుల ప్రక్కనేయున్నవి. వారువాటి నవదలిపెట్టితేచిపోవలసి యుండును. మసీదులకుచుట్టు ప్రక్కలయందు యిస్లాంప్రభుత్వము వారు కొనివేయవలసియుండును, హిందువులు వేరేయిండ్లు సంపాదించుకొనవలసియుండును. అట్లుకొత్తగాయిండ్లు కొనినపోట యిప్పటికిగాని మసీదులకట్టబడియుండు ప్రభుత్వమువారు అజ్ఞాపించవలసియుండును.

ప్రజాశాంతిని సంరక్షించుటకును, వివిధమతస్థులలోపరస్పరసంఘర్షణములుగకుండ అపుటకును వాయిద్యములను వాయించకుండ నిర్బంధము నేర్పరచుట అవసరమైనచో, పెద్దగా వాయించరాదనిమాత్రమే శాసించవలెను. అదియుమసీదులయందు ఊరేగింపులకుమాత్రమే అన్వయించవలెను. మసీదులయందైనను యిపుడు ప్రభుత్వమువారు చెప్పిన ప్రార్థనాసమయములలోనే అయియుండవలెను. తుదకు విజ్ఞప్తి సుల్తానుబజారుప్రజలు నిజాంప్రభుత్వాధికారముక్రిందికి రాకముందు సంపూర్ణమతస్వాతంత్ర్యము ననుభవించుచుండిరనియు, ఆ దేవ్యాతంత్ర్యము అతర్వాతకూడ వారికియుండునట్లు వమ్మకముకలిగించబడెననియు. అనమ్మకము పైననే సుల్తానుబజారుప్రజలు నిజాంప్రభుత్వముక్రిందికి వచ్చుటచేతను, ప్రస్తుతగస్తీ అవరతుకు విరుద్ధమైయుండుటచేతను —యీగస్తీ సుల్తానుబజారులోనైనను అమలు కారాదను. అని చెప్పి ముగించబడెను.

ప్రకటన

సర్వజనులకు తెలియజేయుట యేమనగా నాదుకాణమైన గూబ్బా వెంకటేశం రామలింగం కమీషన్ ఏజెంటు. ఉస్మానుగంజు, లో నాది గలఅణాలజాపాయిలహిస్సాయుండెను. దానినినేను ఈదుకాణపుఇతరహిస్సాదారులగు గంగిశెట్టిరాఘవులు మరియు బట్టునారాయణ గార్లకు రైనామా ద్వారా ౩౧ అర్ది బెహెష్తు ౧౩౪౮ ఫ నాడురిజిష్టరు చేసిఅన్నిహక్కులు జిమ్మేదారీలతోసహాఅమ్మివేసివారికి వప్పగించినాను. ౦౦ందువలన ఇకముందు పైదుకాణముయొక్క యిచ్చిపుచ్చు కొనుటగాని లేకదుకాణమునకు సంబంధించినవే యితరవిషయములో గాని నాకు ఏవిధమైన సంబంధము లేదు, ఇక ఉండదు.

ఇట్లు
గుబ్బా వెంకటేశం,

పిల్లానా
౧ఖుర్దాదు ౧౩౪౮ఫ. ఆ. ముక్తార్ పుప్పలశంకర్యద్వారా

శాసనసభ వారి బిగింపు

ప్రభుత్వము వారు మరల ఓడుట

భారతశాసనసభవారు ప్రభుత్వము వారు తయారుచేసిన ఆదాయవ్యయపుపత్రికములో ప్రతిఅంశమును గూర్చి చర్చించునపుడు ప్రతిఅంశమునుకూడ కొద్దియో గొప్పయో సవరణలుచేసియో లేకపూర్తిగ నిరాకరించియో ప్రభుత్వము వారు తయారుచేసిన రూపములో ఆదాయవ్యయపత్రము అంగీకరింపబడకుండునట్లు చేసియుండిరి. ఉప్పుపన్ను తగ్గించుట టపాలుకార్డుల ధర తగ్గించుటయనికొన్ని ఉదాహరణములు ఇందువల్లతమ ఆదాయములో చాలలోటువచ్చునని యిండియాప్రభుత్వము వారుతలచి పద్దుపత్రమును మొదటిరూపముననే ఆమోదింపబడునట్లు మరలఆలోచించవలసినదని శాసనసభవారినికోరుచు గవర్నరుజనరలు గారు సందేశమంపియుండిరిగదా సర్ జేమ్సు గ్రిగ్గు గారు శాసనసభలో ఆర్థిక సభ్యుడు అని యిప్పుడు ప్రవరాలోచించవలసినదని ప్రతిపాదించెను.

కాంగ్రెసునాయకుడైన భూలాభాయి దేశాయిగారు పట్టరానిఆగ్రహముతో ఆప్రతిపాదనకు వ్యతిరేకముగ ఉపన్యసించుచు యిదివరకుగావించిన తీర్మానములు చక్కగాఆలోచించియే చేయబడినవనియు, యింకా యూరపియనులుకూడ కలిసి యున్నారనియుచెప్పిరి. ధరలు నూటికివొకలువంతున తగ్గియున్న ప్పుడు జీతములలో కోతలను భర్తీచేయుట వివేకరహితమైన స్వార్థపరతయనిరి. ప్రభుత్వము వారు యిప్పటి మొండిపద్ధతి యిట్లే ప్రజలకోరికలను తిరస్కరించుచుండుచో దానిఫలితముగ యిప్పటి ప్రభుత్వము వారు అనుభవించగలరు అని హెచ్చరించిరి. సర్ జహాంగీరు గాంధీ, ఆనీగారును ఉపన్యసించినపిమ్మట ఆర్థికసభ్యుడు సమాధానమిచ్చుచు కాంగ్రెసుపార్టీ వారు మొదటినుంచికూడ వారుఅవలంబించుమార్గములచే ప్రభుత్వము వారిని అవసరాధికారముల కొరకు నుకోవునట్లు పురికొల్పుచున్నారనిరి ఇప్పటి రాజ్యాంగము యింతమాత్రము తృప్తికరముగ లేదనుచు, ప్రతికూలపక్షము వారు ప్రభుత్వవిధానమును తయారుచేయుటలో తమకేమి పాలులేదుగదాయని దుఃఖించుచుండ, ప్రభుత్వము వారు తాము తయారుచేయువిధానమును శాసనసభవారిచే ఆమోదింపచేయు సౌకర్యములు లేదని దుఃఖించుచున్నారనిరి.

తుదకుఆర్థికసభ్యుని ప్రతిపాదనమునకు ౬౬మంది ప్రతికూలముగను, ౪౮మంది అనుకూలముగను యిచ్చిరి ఇట్లుఆర్థికసభ్యుని ప్రతిపాదనము త్రోసివేయబడెను

కరాచీకాల్పులగూర్చి ప్రభుత్వనిర్ణయము

బొంబాయి ప్రభుత్వ హోం మెంబరు ఆర్ డి బెల్ గారు కరాచీవెళ్లి అక్కడిఅధికారులతో సంగతిసందర్భము లనుగూర్చి సంప్రదించిరి. కాల్పులకుముందు అధికారులుచేసిన కట్టుదిట్టములవిషయమై విచారణఅవసరములేదని ప్రభుత్వము వారు తలంచినట్లు తెలియుచున్నది. తమనిర్ణయమునుపమేయముగ ప్రభుత్వము వారుత్వరలో ప్రకటన గావించెదరు.

జార్జి చక్రవర్తి

జూబిలీఫండునకు చందాలు —

జాగీర్దారు మిస్టర్ దోస్తుమహమ్మద్ ఖాన్ గారు ౫౦౦ రూప్యములు హాలీలు

నవాబ్ లుత్ఫుద్దౌలాబహద్దరుగారు సిక్కాహాలీలు ౧౦౦౦ రూప్యములు

నవాబ్ మిర్జాయార్జంగుబహద్దర్ గారు ౫౦౦ రూప్యములు కల్దారు.

సాహెబ్ జాదానవాబుసలాబత్ ఖాన్ బహద్దర్ గారు (౫౦౦) రూప్యములు కల్దారు

నవాబురుస్తుంయార్జంగుబహద్దర్ ౫౦౦ రూప్యములు కల్దారు.

నవాబుకమాల్ యార్జంగ్ బహద్దర్ గారు ౧౦౦౦ రూప్యములు హాలీ.

శ్రీ మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దర్ గారు ౧౫౦౦ సిక్కాహాలీ

రాజాబహద్దర్ ఖాజాసర్ షాసులతాదరు ౫౦౦ సిక్కాహాలీ

నవాబుసాలారుజంగ్ బహద్దరుగారు ౧౦౦౦ సిక్కాహాలీ.

రాజాబహద్దరు షమ్ రాజ్ రాజవంత్ బహద్దరు గారు ౧౦౦౦ హాలీ

నవాబుఅలీనవాజుజంగు ౫౦ హాలీ,

మిస్టరు ఆర్ యం క్రాస్టర్ గారు ౨౫ కల్దారు.

ప్రభుత్వముపై మునిసిపాలిటీ దావా

౧౯౩౦ సంవత్సరములో ఉద్యమదినోత్సవము, కాంగ్రెసువారములు సందర్భములో తమపాఠశాలలు మూసివేసినందులకు ప్రభుత్వము వారు అహమదాబాదు పురపాలకసంఘమునకు చెందిన పాఠశాలల కొసంగవలసిన గ్రాంటునిలిపివేసిరి అందుచే రు ౫౦,౦౦౦ లకు ప్రభుత్వముపై దావాదాఖలుచేయవలెనని అహమదాబాదు పురపాలకసంఘమువారు ఏప్రిలు ౫ తేది సమావేశమున తీర్మానించిరి.

పోలీసు ఉద్యోగులపై తుపాకి కాల్పులు

అత్మీరుజిల్లా పోలీసుసూపరింటెండెంటు జోగ్రా గారు సి ఐ డి. సబ్ ఇన్స్పెక్టరు ఖలీలుద్దీనుగారు ఏప్రిలు ౩వ తేదిరాత్రి అత్మీరులో యొకసినిమానుండి తిరిగి వెళ్ళుచుండగా కచేరిరోడ్డుమీద నొకమనిషివారిని హఠాత్తుగా అడ్డగించి,వారిపైన తుపాకిపేల్చెను. జోగ్రాగారికి కుడిచేతిమీదను ఖలీలుద్దీను గారికి ఎడమచేతిమీదను గాయములు తగిలెను.

తుపాకిపేల్చినమనిషి ఇంకనుపట్టుపడలేదు. ఢిల్లీకుట్ర కేసులో ముద్దాయిగనుండిన రుద్రదత్ మిశ్ర అనువాడు మరియు జిల్లాకాంగ్రెసుకమిటీ కార్యదర్శియగు రమేశచంద్ర వ్యాసఅనువాడు యీసందర్భమున అరెస్టుచేయబడిరి

క్రొత్త ప్రధాన సేనాని

ఇప్పటి యిండియాప్రభుత్వ ప్రధానసేనానియగు సర్ ఫిలిప్ చాల్ హాంస్ చెట్ ఉడ్ జనరలుగారు ఉద్యోగమునుండి విరమించెదరు. వీరిస్థానమున జనరలు సర్ రాబర్టు అర్బుత్నాట్, కాసెల్సుగారు నియమింపబడుదురు. వీరుగవర్నరు జనరలు కార్యనిర్వాహక సంఘసభ్యులుగ గూడ నుందురు,

మిరపకాయలు	మొదలు	,,	35_0_0
	వరకు	,,	36_0_0
చింతపండు	మొంగ్	,,	11_0_0
	,,	,,	11_4_0
కొత్తది	వరకు	,,	13_0_0
	,,	,,	13_4_0
మెంతులు మంచివి ౧౨ శేర్లకు			1_12_0
అల్లం ౧౨	శేర్లకు మొదలు		[illegible]_0_0
కసు వెన్నగమాను ౧౨			9_12_0
నెయ్యి ౪౧			60_0_0
తెల్లగడ్డలు ౧౨	మొంగ్		3_12_0
ఎర్రగడ్డలు	పల్లాంకు మొంగ్		4_0_0

హైదరాబాదు బజారు ధరలు

(కోదాసరపు లక్ష్మీనరసయ్యా ఉస్మాన్ గంజి)

౮—౪—౧౯౩౯

		పల్లాంకు	రు అ. పై.
గోధుమలు శెలాల్లు మొదలు		,,	13_0_0
	వరకు	,,	13_4_0
బియ్యము దొడ్డువి	మొంగ్	,,	13_8_0
,, బాసంగాంలు క్రొత్తవి	మొం	,,	1[illegible]_0_0
	వరకు	,,	18_0_0
,, డిటో పాతవి	మొంగ్	,,	19_0_0
,, కృష్ణసాంబాలు క్రొత్తవి		,,	16_12_0
,, రాజుసాగరాలు క్రొత్తవి		,,	18_12_0
,, నిజాంషిలిం మొదలు		,,	27_0_0
	వరకు	,,	28_0_0
కందులు	పెద్దవి	,,	10_8_0
కందిపప్పు	పెద్దవి	,,	13_8_0
పచ్చపెసలు		,,	9_8_0
పెసరపప్పు		,,	14_0_0
వల్లపెసలు		,,	7_12_0
మినుములు		,,	8_12_0
మినప పప్పు		,,	15_0_0
ఉలవలు		,,	7_8_0
జొన్నలు		,,	9_12_0
శెరసెనగలు		,,	13_14_0
సెనగలు		,,	10_14_0
సెనగపప్పు		,,	13_12_0
పుప్పు		,,	12_0_0
తవుడు		,,	5_0_0
పత్తిగింజలు		,,	8_4_0
ఆముదాలు		,,	11_4_0
ఆవములు		,,	8_4_0
బటాణాలు	మొంగ్	,,	9_0_0
బెల్లము		,,	19_0_0
ఎర్రచక్కెర		,,	19_13_0
తెల్లచక్కెర		,,	13_0_0
ఫ్రాన్సు చక్కెర	దొడ్డుది	,,	13_4_0
వేయసెనగగింజలు చిన్నవి		,,	19_0_0
పసుపు		,,	17_0_0

శాసన సభ్యుల వేళాకోళములు

ఢిల్లీ, ఏప్రిల్ ౧ —

శాసనసభాసను బాదు భారతశాసనసభ్యులెట్లు వసంత మహోత్సవమును సంతోషపూర్వకముగా పండుగ చేసికొనిరో ఏప్రిల్ మొదటి తారీఖున కూడ అట్లే సంతోషపూర్వకముగా గడిపిరి. కోమదహానకు బాదు తమపై వసంతములు తప్పవని సభ్యులకు ముందుగానే తెలిపియుండెను. కాని యీవాదు తమకు తెలియకనే అనేకచిత్రములు జరిగెను. నేడు ఉదయము కొందరు శాసనసభ్యులొకచోటచేరి హోంమెంబరు సర్ హార్రీ హేగుగారు, అవి, సర్ గులాంహుసేనహిదయతుల్లాగారలతో మాట్లాడదలచుచున్నటు వారికి తెలిపిరి హోంమెంబరు చూచుటకువారు వెళ్లినప్పుడు తాను వారిని చూడగోరలేదని హోంమెంబరు చెప్పెను. హోంమెంబరుకు హాస్యరసము మెండుగా నుండుటచే నీతిగతులను తగినట్లుఅయన ప్రకటించితే యుండును కాని అక్కడ ఏమి జరుగునో తెలియదు

సర్వసేనాధిపతి కాస్టిలాషేను మహాత్మునుచూడగోరుచున్నాడని టెలిఫోను ద్వారా చెప్పబడెను

రాజప్రతినిధి కొన్లింగోడు, విజయనగరము కుమారరాజాగారికివిందు చేయదలచుచున్నాడని రాజప్రతినిధి కడనుండి ఆహ్వానమువచ్చినట్లు రాజాలకు తెలుపబడెను అప్పుడప్పుడు రాజప్రతినిధినివాసమునుండి యిట్టిఆహ్వానములు వచ్చుచుండుటచేత నిజమనినమ్మి వారువెళ్లి ఏప్రిల్ మొదటి తారీఖున తాము పూల్సుచేయబడిరని తెలిసికొనివచ్చిరి కాంగ్రెసు వారిమీద గూడ యిట్టిహాస్యములను ప్రయోగించిరి. ఉదయము ౨౫ మంది కాంగ్రెసుసభ్యులు సత్యమూర్తిగారి యింటికిపోయి కుమారుడుపుట్టినందుకు ఆయనను అభినందించిరి అసఫాలీగారినిగూడ యీవిధముగానే హాస్యము చేసిరి లాలా శ్రీరామగారు సర్ తోఫిక్ ఖాన్ గారికిని వారిభార్యకును చేసినవిందులో యీ హాస్యములు, చిత్రములు ఒకరిద్వారా ఒకరికివ్యాపించెను అందరును కడుపుబ్బ నవ్వుకొనిరి (ఆంధ్ర)

గేదెపాలకంటే ఆవుపాలు శ్రేష్ఠము

"ఆవుపాలకును గేదెపాలకునుగలభేదమును పరిశోధించి తెలుసుకొనవలెనని డాక్టరు గానె బోలుగారినికోరగా వారు తమ అభిప్రాయమును నాకు తెలియచేసిరి దానినిదిగువను వివరించుచున్నాను

౧ ఆవువెన్నలో ఆయోడిను కలదుగాని గేదెవెన్నలోగూడ ఆయోడిను గలదనుటకెట్టి యాధారమును దొరకలేదు

౨ ఆవువెన్నలోను గేదెవెన్నలోనుగూడ యే. డి విటమినులున్నవి యావువెన్నలో యే విటమినులను గేదెవెన్నలో డి విటమినులు హెచ్చుగానున్నవి.

౩ పందికడుపులోనుండు క్రొవ్వు వెుక్కలనెయ్యి, జంతువుకడుపులోనుండుకొవ్వువీటికంటె వెన్నలోనికొవ్వు మిక్కిలిశ్రేష్ఠమయినది.

౪ త్వరగాజీర్ణమయిరక్తములో కలియునట్టిభాగములు గేదెవెన్నలోకంటె యావువెన్నలో మిక్కిలి హెచ్చుగానున్నవి కావున బిడ్డలకును బలహీనులకును గేదెవెన్నకంటెయావువెన్నయేచాలమంచిది

౫ గేదెపాలవలన గలుగునంత హెచ్చుగా నావుపాలవలన వెన్నకలుగదు

కొబ్బరినూనె, నువ్వులనూనె మున్నగు నెుక్కలనూనెలలో (వెజిటబిల్ఆయిల్) విటమినులు చాలతక్కువగానుండును కాని త్వరగారక్తములోకలియును ఇతరభాగములు మిక్కిలి హెచ్చుగానున్నవి.

మనుష్యుని శరీరములోని క్రొవ్వుతోపోల్చదగిన క్రొవ్వు గేదెవెన్నలోకంటెయావువెన్నలోనేయున్నది"

అని డాక్టరు గానెబోలుగారు వాక్రువ్వెనని గాంధిమహాత్ముడు వ్రాసెను. [హరిజను]

ఆంధ్ర సహకార సమ్మేళన మహాజన సభ

ఏలూరు, ఏప్రిలు ౧౦ —

ఆంధ్రసహకారసమ్మేళన మహాజన సభ నిన్న సాయంకాలము గుంటూరు గ్రామమందు శ్రీయుత సామవేదం సత్యనారాయణమూర్తి గారి యాధ్యక్షతను జరిగియుండెను

సహకారోద్యమ ప్రచారముకొరకు పత్రికనొకదానిని స్థాపించుటకును, ఆంధ్రులకొరకు ప్రత్యేకమైన యొక సహకారసంఘములు నేర్పరచుటకు శ్రీయుతనరసింహ దేవర సూర్యనారాయణగారి కొరకు మొదలగు తీర్మానములు గావింపబడినవి. [ఆంధ్ర]

గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘముల తగాదాలు

గుంటూరు, ఏప్రియల్ ౧ —

గుంటూరుజిల్లా కాంగ్రెసుకమిటీ తగాదాలను పరిశీలనచేసి పరిష్కరించుటకును, తనితో సదరుతగాదాల రిపోర్టుల నువిచారణచేసి అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారికిపంపుటకును అధికారమివ్వబడిన అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గసభ్యుడైన శ్రీయుత భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నేడుమధ్యాహ్నము గుంటూరువచ్చి రాధాకిషన్ కళాశాలలో జిల్లాలోని కాంగ్రెసు ముఖ్యులతో ముచ్చటించిరి ఒకజిల్లా కాంగ్రెసుకమిటీతరఫున వారిబిపోర్టును శ్రీచావలి సూర్యనారాయణపంతులుగారు దాఖలుచేసిరి ఉభయపార్టీలసమ్మతిపై విచారణ వాయిదా వేయబడినది. [ఆంధ్ర]

పైసానిధి

అంకాపురకేలు గాయముక్కలి పేదవారు ఒక్కొక్క మనుష్యునివద్దనొక్కొక కాసువంతునచందావసూలుచేసి పైసానిధిని ౧౯౨౬ లో కేరళ నగరాలయలోచేను కాలిచేనికిదినిరు వారుకూడొక కాసువసంతోషపూర్వకముగా యిచ్చెదరు. అరీతిగా చేరినధనముతో పూజాపుచేయునున్న తరగానులో నకడు నద్దమునఫ్యాక్టరీ (స్టాక్‌కంపెనీ) నేర్పరచెను పందలకొలది యువకులు దానిలోపనిచేసి జీవించుచున్నారు ఇటీవలనే పయిసాఫండుసంఘము వారుఒకతోత్సవము జరిపిరి ఆసందర్భమున వారొక గ్రంథముప్రకటించిరి దానిని బహుమతి గాంధిగారికి దగునట్లు వ్రాయుచున్నాను —

సెక్రటరీ, పయిసా ఫండు, ౨౭౪, శనవారు, పూనా౨,"

అని మహాత్ముడువ్రాసెను. [హరిజను]

హిందువుల దేవునిపై చెప్పువిసరుట

జమ్మలమడుగు, ఏప్రిలు ౫ —

క్రొత్త సంవత్సరాదియగుటచే నిన్న సాయంకాలము ౬ గంటలకు హిందువులు దేవుని ఊరేగింపుజరిపిరి. మేము షష్ఠ్యముచంద్రుని చూచితిమి గాన హిందువులు వాద్యములతో ఊరేగింపుజరుపగూడదని మహమ్మదీయులనిరి. ఊరేగింపు సగముదూరమువచ్చినది గాన ఊరేగింపు పూర్తి కావలెనని డి పోబారావు, టి. వరసారెడ్డిగారు ముస్లిములకు తెలిపిరి. సాయంకాలము ౭ గంటలకు ఊరేగింపుబయలుదేరినది. రాత్రి ౯ గంటలకు మహమ్మదీయులు విరోధించిరి ఎవరో విగ్రహముపైని చెప్పువిసరిరి పోలీసువారువచ్చి గుంపును చెదరగొట్టిరి.

ప్రొద్దుటూరునుండి పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు రిజర్వుపోలీసులతో రాత్రి ౧౦ గంటలకువచ్చెను. తరువాత మహమ్మదీయులు అభ్యంతరపెట్టనందున ఊరేగింపు సరిగాజరిగినది రాత్రి ౧౨ గంటలకు పోలీసువారికావలిక్రింద ఊరేగింపు దేవాలయము చేరెను

(ఆంధ్ర)

ఆనువంశిక ఆయుర్వేద వైద్యసంఘ సమావేశము

అఖిలభారత ఆనువంశిక ఆయుర్వేద వైద్యసంఘము యొక్క సమావేశము గుంటూరు దివ్యజ్ఞాన సమాజమందిరములో ౩౧-౩-౩౫ తేదిమధ్యాహ్నము ౨ గంటలకుజరిగెను. శ్రీమాన్ ప్రొఫెసర్ దివిరంగాచార్యులుగారు అధ్యక్షతవహించిరి. ఆంధ్రదేశములో వివిధజిల్లాలనుండి మలబారు, మైసూరు, హైదరాబాదు మొదలగుదేశములనుండి సభ్యులువచ్చిరి అధ్యక్షులవారు అధ్యక్షులస్థానమలంకరించి సభ్యులకెల్లరకు స్వాగతమొసంగి ఆయుర్వేదమునందు వివిధములగు శాఖలలో దేశమునందంతటను పరీక్షలు పెట్టవలసిన ఆవశ్యకతనుగూర్చియు, యీసంఘనిబంధనలకొన్ని ఆచరణార్హములుకానందున వాటిమార్పునుగూర్చియు ఉపన్యసించుచు యీసంఘమునకు సంబంధించిన మలబారు ఆరవదేశము మొదలగు రాష్ట్రములలో అనుబంధసంఘములుగానున్న యితర రాష్ట్ర సంఘములలోకూడ వారివారిభాషలలోనే పత్రికలు ముద్రించుకొనుటకు అనుజ్ఞనివ్వవలసినదనియు యీసంఘము యేర్పడినప్పటినుండియు దేశమునందంతటను అన్నిమూలలయందుగల వైద్యులకును హకీములకును మాంద్యము వాయిదేశములో క్రొత్తక్రొత్త సంఘములు వర్ధిల్లుచుండుట శుభోదయమనియు, అటినూతనసంఘములయందు ద్వేషభావము విడనాడి సమభావముతో నుండి ప్రోత్సహించుట యీసంఘసభ్యులకు అవసరమనియుచెప్పి యీసంఘసభ్యత్వరుసుము ఎక్కువగానున్నందున ప్రతిపల్లెటూరివైద్యులను ఇంకఎక్కువగా చేర్చుటకు వీలగునట్లు సభ్యత్వరుసుము తగ్గించవలసినదిగా సూచించుచు ఉపన్యసించిరి (ఆంధ్ర)

గ్రంథాలయోద్యమ ప్రచారపుబూచి

తాడేపల్లిగూడెం తాలూకాలో గ్రంథాలయములను స్థాపించుటకును, ప్రస్తుతమున్నగ్రంథాలయముల నుద్ధరించుటకును, యిచ్చటనెచ్చట యేయే గ్రంథాలయములెల్లు పనిచేయుచున్నది. తెలిసికొనివాటికి తగు సలహాల నొసగుటకును, యింకనునితరవిధముల సహాయము చేయుటకును, సుమారు రెండుసంవత్సరములక్రిందట, తాలూకా గ్రంథాలయసంఘము స్థాపించిరి యీసంవత్సరం కడచిననెలలో తాలూకా గ్రంథాలయయాత్రకు జరిపిరి యీయాత్రా సంఘమువారు యాత్రచేయుచుండగనే పూర్వముసలమాన్యులు యీ సంఘమునకు రాజకీయములతో సంబంధమేమియు లేదనియు, యిట్టి కలహా గ్రంథాలయోద్యమ ప్రచారము ... బయలుదేరుచున్నదనియు, గాన జిల్లాబోర్డుగ్రంథాలయములున్న ఆయాగ్రామములలోని గ్రంథాలయోద్యోగులకును పాఠశాలోపాధ్యాయులకును, యీవిషయములో మాతోతోడ్పడి, తగుసహకారమొసగ ... సలహాలనొసగ కలసినదని జిల్లాబోర్డుఅధ్యక్షులకు వ్రాసిరి అందుపయిని, జిల్లాబోర్డుఅధ్యక్షుల యొద్దనుండి యాత్రాసంఘమువారి సంచారకార్యక్రమము పూర్తియైనపిమ్మట ,,మీయాత్రాసంఘము వారు నా జిల్లాబోర్డుపరిపాలనలోనుండిన గ్రంథాలయములు ఆలోచించుట కింతమాత్రమును అంగీకరింపజాలనని వ్రాయుటకు విచారించుచున్నాను. అనుజవాబువచ్చినది. అని ఆంధ్రపత్రికకు తెలిసినది.

మొహరం పండుగలలో శ్రీరామ నవమి

ఏలూరులో అధికారుల న్యాయమైనతీర్పు

ఏలూరు, మార్చి ౩౦: —

త్వరలో రానున్న శ్రీరామనవమి, మొహరంపండుగలు జరుపువిషయములో యీపురమందున్న హిందువులు మహమ్మదీయులమధ్య ఇదివరకు అంగీకారముగుదుర్చబడిన కుదుర్పు వరకవని ప్రభుత్వాధికారులు పలుమారు గట్టిప్రయత్నము కృషియగుటచే, ఇరుమతములవారును తమతమపండుగలు యథావిధి జరుపుకొనవచ్చునని అధికారులనుజ్ఞ యొసగియున్నారు.

చివరకు సబుడివిజనలు మేజిస్ట్రేటుగారు, ఉభయపక్షములవారితోడను, ఎవరిపండుగవారు జరుపుకొనవచ్చుననియు, ప్రభుత్వమువారు, శాంతిభద్రతలను కాపాడుటకు తగుచర్యగైకొనెదరనియు తెలియపర్చిరి.

(ఆంధ్ర)

కాకినాడలో నేతివర్తకుల సమ్మె

కాకినాడ, ఏప్రిల్ ౧.—

నేయినూనె అమ్మునట్టివర్తకులందరును పొరుగూళ్ళనుండివచ్చి అమ్మునట్టివారును కాకినాడ మ్యునిసిపాలిటీవారు ఆక్ట్ టర్మినసు కాపసమునుసరించి చేయుచుండిన ప్రాసెక్యూషన్ల నిరసించుటకుగాను గతవారముతీర్మానించుకొని మహాజనసభ పెట్టుకొన్నట్లుగా నేటినుండిసమ్మె ప్రారంభించి అమ్ముటనుమానివైచిరి. సంవత్సరాదిపండుగముందు నేయి నూనెలమ్మకపోవుట పౌరులకుచాలకష్టము నున్నది.

మ్యునిసిపల్ అధికారులు వర్తకులు సంప్రదించుకొనుచున్నారు కాని తృప్తికరమైనఫలితము కలుగుటకు తగుపద్ధతి నవలంబించినట్లు గానరాకున్నది.

—ఆంధ్ర.

సహకార మహాసభ

పశ్చిమగోదావరిమండల ఐదవ సహకారసభ మార్చి ౩౦ వ తేది మధ్యాహ్నము పట్లూరుగ్రామమున శ్రీయుత కళా వెంకటావుగారి యధ్యక్షతను జయప్రదముగ జరిగియుండెను.

హరిజనపత్రిక ప్రకటన స్థలము మార్పు

గాంధిమహాత్ముని ప్రకటన

వార్ధాగంజి, ఏప్రిలు ౪.—

హరిజనపత్రిక వెనుక పూనాలో ఆర్యభూషణ ప్రెసులో ముద్రింపబడెను తరువాతనది మద్రాసునకు మార్చబడెను ఈ ౧౩వ శనివారమునుండి ఆదివారల పూనాలోనే ముద్రింపబడును మహాదేవ దేశాయి దానికి సంపాదకులుగానుందురు ఇంగ్లీషులో హరిజనపత్రికయును గుజరాతీలో హరిజనబంధు పత్రికయును కూడ మందువారమునుండి పూనాలో ఆర్యభూషణ ప్రెస్సులోనే ముద్రింపబడును అడ్రెసు ,, మేనేజరు లేక ఎడిటరు, హరిజన లేక హరిజనబంధు, ఆర్యభూషణప్రెస్సు పూనా ౪ అని మహాత్ముడువ్రాసెను.

తిరుపతి పురపాలకసంఘమువారి స్వదేశీ తీర్మానము

కడచినవారమున జరిగిన స్పెషల్ మీటింగులో మరా శ్రీ కే యల్ వరదాచార్యులువారు దిగువనిచ్చిన తీర్మానములను ఉపపాదించిరి మ్యునిసిపాలిటీకి కావలసిన కాగితములు, పెనసిళ్లు మొదలగువాటిని కొనుగోలుచేయుటలో స్వదేశీవస్తువులు అనగా హిందూదేశములో తయారగు వస్తువులనే కొనవలసినదని తీర్మానమును ఉపపాదించిరి ఏకగ్రీవముగ అంగీకరింపబడెను.

(ఆంధ్ర)

గోలకొండపత్రికా ప్రచురములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాధ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-2-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కార్డు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

నోటు:—పోంచుపులవంపుగల ప్రతులు ఖర్చైపోయినవి.

REG. No. H. 45 Reg. No. M. 2185



Printed and published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Editor K Balakrishna Reddy